WWW.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక



ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

24-1-2025

## బోనకల్ గ్రామసభలో రసాభాస

**బోనకల్, జనవరి 23, మహా:** బోనకల్ గ్రామసభలో తీవ్ర పరిణామాలు చోటు చేసుకున్నాయి. అధికారుల ఆధ్వర్యంలో నిర్వహిం చబడిన ఈ సమావేశంలో గ్రామస్తులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. గ్రామసభ ప్రారంభమైనప్పటికి, అధికారుల వద్ద పూర్తి రిపోర్టు లేకపోవడం, గ్రామస్థుల ఆందోళనకు కారణమైంది.



05



## గ్రామసభల్లో చదివే జాబితా తుది జాబితా కాదు...!

- జాబితాలో ఉంటే ఉన్నట్లు.... లేకపోతే రానట్లు కాదు
- అర్హత ఉండి పేరు రాకపోతే మళ్ళీ దరఖాస్తు చేయండి.
- వాటి ఆధారంగానే ఫైనల్ లిస్ట్ విడుదల చేస్తాం.
- పేదవాళ్లలో బహు పేద వాళ్ళకి మొదటి ప్రాధాన్యత.
- ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రతిపక్షం ఓర్వలేక పోతుంది.
- ఇలాగే చేస్తే బీఆర్ఎస్ కు రాబోయే ఎన్నికల్లో డిపాజిట్లు కూడా దక్కవ్.
- తిరుమలాయపాలెం మండల పర్యటనలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

03



# కొత్తగూడెంలో విమానాశ్రయానికి ముందడుగు

### సానుకూలంగా స్పందించిన ఎయిర్ పోర్ట్ ప్రత్యేక నిపుణుల బృందం

పారిశ్రామిక ప్రాంతమైన కొత్తగూడెంలో గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయం ఏర్పాటు చేయాలని.. తొలి నుంచీ ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి.. విశేష కృషి చేయగా అది సాకారం కాబోతోంది. ఢిల్లీ నుంచి వచ్చిన ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ ) ఉన్నతాధికారుల ప్రత్యేక పర్యవేక్షణ బృందం సర్వే అనంతరం.. ఇక్కడ విమానాశ్రయం ఏర్పాటుకు అంతా అనుకూలంగా ఉందని ప్రకటించారు.

భద్రాద్రి కొత్తగూడెం, మహా

02

### ఎంపీ విశేష కృషి..

గతేడాది జూలైలోనే లోక్ సభ లో 377 నిబంధన కింద ఈ అంశాన్ని లేవనెత్తారు. దీనికి కేంద్ర విమానయాన శాఖ మంత్రివర్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు స్పందిస్తూ.. సానుకూలంగా లిఖితపూర్వక సమాధాన మిచ్చారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఎంపీల బృందంతో కేంద్ర మంత్రిని కలిశారు. ఇక్కడ సర్వే జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.36 లక్షలు కేటాయింపజేశారు.



### పవర్ పాయింట్ ప్రజెంటేషన్

కొత్తగూడెంలోని కలెక్టరేట్ లో ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి, కలెక్టర్ జితేష్ వి పాటిల్, స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ఉన్నతాధికారులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రజెంటేషన్ ద్వారా.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పర్యాటక ప్రాంతాల గురించి వివరించారు.

సింగరేణి, కేటీపీఎస్, స్పాంజ్ ఐరన్, హెవీ వాటర్ ప్లాంట్.. తదితర ప్రతిష్టాత్మక కేంద్ర ప్రభుత్వ సంస్థలు, పరిశ్రమలు ఉన్నాయని, దక్షిణ అయోధ్య భద్రాచలం పుణ్యక్షేత్రానికి వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు వస్తారని వివరించారు. ఇక్కడి సానుకూల అంశాలను ఎంపీ రఘురాం రెడ్డి కూడా ప్రత్యేకంగా గుర్తు చేశారు.



06

## మావోయిస్టుల కుట్ర భగ్నం

ఐఈడి ని నిర్వీర్యం చేసిన భద్రతా బలగాలు..

**చర్ల ,మహా:** ఛత్తీస్ ఘడ్,బీజాపూర్ జిల్లాలోని బాసగూడా, ఆవుపల్లి రహదారిలో భద్రతా బలగాలే లక్ష్యంగా మావోయిస్టులు అమర్చిన 50 కిలోల భారీ మందుపాతరను భద్రతా బలగాలు నిర్వీర్యం చేశాయి.

# కొత్తగూడెంలో విమానాశ్రయ ఏర్పాటుకు ముందడుగు


## విమానాశ్రమ ఏర్పాటుకు స్థల పరిశీలనకు కేంద్ర బృందం పర్యటన

- జిల్లాలో విమానాశ్రయ ఏర్పాటు ఆవశ్యకతను బృంద సభ్యులకు వివరించిన ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డి
- జిల్లా వాసుల చిరకాల వాంఛ నెరవేరబోతుంది: జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్
- విమానాశ్రయ ఏర్పాటు ద్వారా వాణిజ్య రంగం అభివృద్ధి
- కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు

**భద్రాద్రి కొత్తగూడెం, జనవరి 23 , మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వాసుల చిరకాల వాంఛ అయినటువంటి విమానాశ్రయ ఏర్పాటుకు ముందడుగు పడింది. గురువారం జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటు చేయడానికి గాను అనువైన స్థల అధ్యాయనకి కేంద్రం నుండి ఏరో ప్లానింగ్ అధికారి అబ్దుల్ అజీజ్, ఆర్కిటెక్చర్ అధికారి మొహమ్మద్ సాకిబ్, ఆపరేషన్ అధికారి ప్రశాంత్ గుప్తా, సి.ఎన్.ఎస్ అధికారి ఆర్.దివాకర్, ఇంజనీరింగ్ అధికారి సి, మనీష్ జోన్వాల్ మరియు, ఎఫ్ పి డి అధికారి ప్రవీణ్ ఉన్నికృష్ణన్ ఆరుగురు సభ్యులతో కూడిన ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ( ఏ ఏ ఐ ) బృందం కొత్తగూడెం గరీబ్ పేట చుట్టూ సుజాతనగర్, చుంచుపల్లి కొత్తగూడెం మండలాల పరిధిలో పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ బృంద సభ్యులకు విమానాశ్రయ ఏర్పాటుకు ఈ స్థలం గుర్తించడానికి గాను గల కారణాలను మరియు జిల్లాలో విమానాశ్రయ ఏర్పాటు వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటు చిరకాల వాంఛ అని ఇక్కడ ఏర్పాటు చేయడం ద్వారా ఆస్పిరేషన్ జిల్లా అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని ఆయన సభ్యులకు వివరించారు. అనంతరం మ్యాప్ ద్వారా స్థలం యొక్క వివరాలను సభ్యులకు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా వాసుల చిరకాల వాంఛ నెరవేరబోతుందని దానికి గాను కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల కృషితో ఎయిర్పోర్ట్ స్థాపనకు సాధ్య అసాధ్యాల ను పరిశీలించడానికి కేంద్ర బృందం జిల్లాకు వచ్చిందన్నారు. విమానాశ్రయ స్థాపనకు గాను మొత్తం 950 ఎకరాల భూమిని సూచించామని దీనిలో 20 నుండి 30 శాతం పట్టా భూములు, 70 శాతం అవి భూములు ఉన్నాయని తెలిపారు. కేంద్ర బృంద సభ్యులకు విమానాశ్రయం ఏర్పాటు వల్ల జిల్లా కి జరిగే అభివృద్ధి గురించి వివరించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి బృంద సభ్యులతో మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో




విమానాశ్రయం ఏర్పాటు చేయడం వలన ఆంధ్రప్రదేశ్,చత్తీస్గడ్ రాష్ట్రాలకు అనుసంధానం గా ఉంటుందని ఆయన వివరించారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం దేశంలోనే రెండవ ప్రాముఖ్యత కలిగిన రామ మందిరం అని విమానాశ్రయ ఏర్పాటు ద్వారా పర్యాటకం అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు. అనంతరం బృంద సభ్యులకు రెవెన్యూ ఫారెస్ట్ మైనింగ్ విద్యుత్ ఇరిగేషన్ ఇంజనీరింగ్ మరియు సర్వే అధికారులు విమానాశ్రయ ఏర్పాటుకు సూచించిన భూమి అనుకూలతను మరియు పూర్తి వివరాలను బృంద సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా బృంద సభ్యులు విమానాశ్రయ ఏర్పాటుకు స్థల లో ఉన్నటువంటి వనరులు, రహదారులు, మరియు గుట్టలు ఏమైనా ఉన్నాయా, నిర్మాణానికి సాధ్య మరియు అసాధ్యాలను పరిశీలించారు. వ్యూ పాయింట్ ద్వారా మొత్తం స్థలంను వీక్షించి ఫోటోలు తీసుకున్నారు. అనంతరం బృంద సభ్యులు మాట్లాడుతూ, అన్ని జాతీయ అంతర్జాతీయ ప్రమాణాలను పరిశీలించి త్వరితగతిన నివేదికలు సమర్పిస్తామని తెలిపారు. అనంతరం విమానాశ్రయ ఏర్పాటుకు జిల్లాకు విచ్చేసిన కేంద్ర బృంద సభ్యులను శాలువా మరియు మేమంటోలతో సత్కరించారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, కొత్తగూడెం ఆర్డీవో మధు, తాసిల్దార్ పుల్లయ్య, సిపిఓ సంజీవరావు, ఎంపీటీసీఎల్ ఎస్సీ మహేందర్,ఆర్ ఎం బి ఈఈ వెంకటేశ్వర్లు, సుజాతనగర్ తాసిల్దార్ శిరీష,మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## 481 గ్రామపంచాయతీలు

ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధ్యక్షతన ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు కేంద్ర బృంద సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఉమ్మడి ఖమ్మం జిల్లా లో విమానాశ్రయం ఏర్పాటు ఆవశ్యకతను పవర్ ప్లాంట్ ప్రజెంటేషన్ ద్వారా బృంద సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో 481 గ్రామపంచాయతీలు 12 లక్షల జనాభా ఐదు నియోజకవర్గాలు మరియు కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ప్రతిపాదనలో ఉందని కలెక్టర్ తెలిపారు. జిల్లా భౌగోళిక స్వరూపాన్ని మ్యాప్ ద్వారా సభ్యులకు వివరించారు.

## జిల్లా అభివృద్ధికి విమానశ్రయం

ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషితో జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటుందని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలకు దేశ విదేశాల నుండి వాణిజ్య,పర్యాటక అవసరాల నిమిత్తం ప్రజలు ప్రయాణించవలసి వస్తుందని, హైదరాబాదు నుండి జిల్లాకు ప్రయాణం సాగించాలంటే ఆరు గంటల సమయం పడుతుందని జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటు చేయడం ద్వారా జిల్లా అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుందని సభ్యులకు తెలిపారు. స్థల పరిశీలన నివేదికలను త్వరితగతిన పూర్తి చేసి బృంద సభ్యులను ఆయన కోరారు. దానికి కాను అవసరమైన అన్ని నివేదికలను అందిస్తామని తెలిపారు.

## కొత్తగూడెం అన్ని రంగాలలో ముందంజ

కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్ని రంగాలలో ముందంజలో ఉందని విమానాశ్రయ ఏర్పాటు ద్వారా జిల్లా అభివృద్ధికి దోహదపడుతుందని ఆయన తెలిపారు. హైదరాబాద్ తర్వాత రాష్ట్రంలోనే పరిశ్రమలు జిల్లాలోని అధికంగా ఉన్నాయని, జాతీయ అంతర్జాతీయ పారిశ్రామికవేత్తలు ప్రయాణానికి మరియు పర్యాటక రంగ అభివృద్ధికి విమానాశ్రయం ఏర్పాటు చాలా ముఖ్యమని సభ్యులకి తెలిపారు.





మహా పత్రిక
ANN తెలుగు

## ఖమ్మం జిల్లా జైల్లో భద్రత సమీక్ష



**ఖమ్మం, జనవరి 23, మహా:** ఖమ్మం జిల్లా కేంద్ర కారాగారంలో భద్రత సమీక్ష సమావేశం నిర్వహించారు. ఛైర్మన్‌గా ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఐపీఎస్, కన్వీనర్‌గా పర్యవేక్షణ అధికారి ఏ. శ్రీధర్, సభ్యులుగా ఏసీపీ (సిటీ ఆర్మ్ రిజర్వ్) సుశీల్ కుమార్ సింగ్, జిల్లా సబ్ జైళ్ల అధికారి జి. వెంకటేశ్వర్లు హాజరయ్యారు. కారాగారంలోని అన్ని బ్లాకులను అధికారులు పరిశీలించారు. ఖైదీలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. నిరక్షరాసులైన ఖైదీలకు విద్యాబోధన కార్యక్రమాలను సమీక్షించి ప్రశంసించారు. కారాగార భద్రత, నిర్వహణపై పలు సూచనలు చేశారు. పరిశుభ్రత, పచ్చదనం అభినందనీయమని, ఇలాగే కొనసాగించాలని సూచించారు.

## అధికారుల తీరుపై ఎమ్మెల్సీ మధుసూదన్ ఆగ్రహం



**ముదిగొండ, జనవరి 23 , మహా:** ప్రజా సమస్యలను పరిష్కరించడంలో అధికారులు విఫలమవుతున్నారని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాత మధుసూదన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం నాడు ముదిగొండ మండలం గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామ సభలో తాతా మధుసూదన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు అందించడంలో నిర్లక్ష్యంపై అధికారులను ప్రశ్నించారు. అనార్హుల జాబితాలో లబ్ధిదారుల పేర్లు చేర్చడం ఏ విధంగా జరిగిందో వివరించాలని కోరుతూ, అర్హులైన ప్రతి ఒక్కరికి తెల్ల రేషన్ కార్డులు, ఇంద్రమ్మ ఇళ్లు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లబ్ధి చేకూర్చే సమయంలో అవకతవకలు మానుకోవాలని, ఒకే కుటుంబానికి పునరావృతంగా ప్రయోజనాలు కల్పించే విధానాన్ని విడనాడాలని అధికారులకు సూచించారు. గ్రామ సభలో పాల్గొన్న ప్రజలు తమ ఆవేదన వ్యక్తం చేస్తూ, అర్హులైనప్పటికీ తమకు లబ్ధి దక్కలేదని ఎమ్మెల్సీకి వివరించారు. ప్రజలు వ్యక్తపరిచిన సమస్యలను జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్సీ హామీ ఇచ్చారు. రాజకీయాలకు అతీతంగా నిరుపేదలకు సహాయం అందించాలని అధికారులను విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ అధికారులు, గ్రామస్థులు, పథకాలకు ఎదురు చూస్తున్న లబ్ధిదారులు పాల్గొన్నారు.

## బాధితులకు ఎల్ఓసి అందించిన మంత్రి



**ఖమ్మం రూరల్, జనవరి 23, మహా:** వివిధ అనారోగ్య కారణాలతో బాధపడుతున్న ఇద్దరికీ తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఎల్ఓసి లను గురువారం అందజేశారు. ఖమ్మం రూరల్ మండలం కొండాపురం గ్రామానికి చెందిన పీ. భద్రయ్య కి రూ. మూడు లక్షల, కూసుమంచి మండలం నర్సింహుల గూడెం గ్రామానికి చెందిన కే. ఉప్పమ్మకు రూ. రెండున్నర లక్షల ఎల్ఓసిని ఆయా గ్రామాల నాయకుల సమక్షంలో తన క్యాంపు కార్యాలయంలో మంత్రి అందించారు.

## ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు



**మధిర రూరల్, జనవరి 23, మహా:** మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడాయి. ముందుగా, అసోసియేషన్ సభ్యులు నేతాజీ చిత్రపటానికి పూలమాలవేసి పూలతో నివాళులర్పించి మౌనం పాటించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ, సుభాష్ చంద్రబో జన్మదినం సందర్భంగా ఆయనకు నివాళులర్పించడం ఎంతో సంతోషకరమైంది" అని అభిప్రాయపడారు. పల్లపోతు ప్రసాదరావు, చుక్కా రాంబాబు, గండూరి రాంబాబు, కస్తాల సతీష్, వందనపు శ్రీనివాసరావు, ఇన్ స్టైల్ రాము, షేక్ సుకూర్, మాచర్ల శ్రీనివాసరావు, ఎల్వి రెడ్డి, అన్నపూర్ణ శాస్త్రి, సముద్రాలు ఉపేంద్ర, వట్టే సైదులు, చింతల నాగేశ్వరరావు, చింతల అప్పారావు, గొర్రెముచ్చు పాల్గొన్నారు.



# గ్రామసభల్లో చదివే జాబితా తుది జాబితా కాదు

- జాబితాలో ఉంటే ఉన్నట్లు లేకపోతే రానట్లు కాదు
- అర్హత ఉండి పేరు రాకపోతే మళ్ళీ దరఖాస్తు చేయండి
- వాటి ఆధారంగానే ఫైనల్ లిస్ట్ విడుదల చేస్తాం
- పేదవాళ్లలో బహు పేద వాళ్ళకి మొదటి ప్రాధాన్యత
- ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రతిపక్షం ఓర్వలేక పోతుంది
- తిరుమలాయపాలెం పర్యటనలో మంత్రి పొంగులేటి

**తిరుమలాయపాలెం, జనవరి23, మహా:** గ్రామసభల్లో చదివే జాబితా తుది జాబితా కాదని... ఈ నెల 26 నుంచి అమలు కాబోతున్న నాలుగు పథకాల జాబితాలో పేర్లు రాలేదని ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని జాబితాలో పేరు ఉంటే ఉన్నట్లు.... లేకపోతే రానట్లు కాదని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. తిరుమలాయపాలెం మండలంలో కేశవాపురం, తిప్పారెడ్డి గూడెం, జల్లెపల్లి, హైదరసాయిపేట, పడమటి తండా, జోగులపాడు, చంద్రు తండా, మహ్మదపురం తదితర గ్రామాల్లో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన సభలను ఉద్దేశించి మంత్రి పొంగులేటి మాట్లాడారు. పేదవాళ్ళల్లో బహు పేదవాళ్ళకు మొదటి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా ఇలా ఏ పథకం అయినా అర్హత ఉన్న వారికే అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం జరిగే గ్రామ సభల్లో ప్రకటించే జాబితాలో అర్హత ఉండి పేరు రాకపోతే ఆ గ్రామ సభల్లోనే మళ్ళీ తెల్ల కాగితం పైన దరఖాస్తులు రాసి ఇచ్చినా వాటి ఆధారంగా అర్హులను ఎంపిక చేస్తామని తెలిపారు. పాలేరు నియోజకవర్గంలోనే కాదు.... రాష్ట్రం అంతా ఇదే పద్ధతి అవలంభించడం జరుగుతుందని తెలిపారు. జాబితాలను ప్రకటించే క్రమంలో కొన్ని పొరపాట్లు దొర్లిన మాటలు వాస్తవమేనని వాటిని సవరించేందుకే మళ్ళీ గ్రామ సభలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఇది నిరంతర ప్రక్రియ అని విడతల వారీగా ప్రజా ప్రభుత్వంలో ప్రతీ పేదవానికి న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు. ప్రతిపక్షం కావాలనే అనవసర రాద్ధాంతాలు సృష్టించుతుందని పేర్కొన్నారు. పేదవాడికి మంచి చేసే ప్రభుత్వాన్ని విమర్శించడం తగదన్నారు. ప్రతిపక్షాల ఆరోపణల్లో వాస్తవం లేదని అన్నారు. పదేళ్లు అధికారంలో ఉండి కూడా ఒక పేదవాడికి కూడా న్యాయం చేయలేకపోయిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పుడు ప్రజా ప్రభుత్వం చేస్తుంటే చూసి ఓర్వలేక అవాకులు చవాకులు పేలుస్తుందన్నారు. ఇలాగే చేస్తే రాబోయే ఎన్నికల్లో డిపాజిట్లు కూడా రావని ఎద్దేవా చేశారు. ఈ పర్యటనలో రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబీ స్వర్ణకుమారి, రామసహాయం నరేష్ రెడ్డి, చావా శివరామకృష్ణ, బెల్లం శీను, మంగీలాల్, కొప్పుల అశోక్, రామసహాయం అరవింద్ రెడ్డి, నరేందర్ రెడ్డి, పోట్ల కిరణ్, జడల నగేష్ గౌడ్, అంబేద్కర్, సుధాకర్ రెడ్డి, రాం రెడ్డి, ఉన్నం రాజశేఖర్, చీమ్లా తదితరులు ఉన్నారు.

## టీఎన్జీవోస్ నూతన కార్యవర్గానికి మంత్రి పొంగులేటి అభినందనలు

**ఖమ్మం సిటి, జనవరి 23, మహా:** టీఎన్జీవోస్ యూనియన్ ఖమ్మం జిల్లా కమిటీ నూతనంగా ఏర్పాటయిన సందర్భంగా గురువారం నూతన కార్యవర్గం తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిని ఆయన క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా వారిని మంత్రి పొంగులేటి అభినందించారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు ఈ ప్రభుత్వం దశలవారీగా పరిష్కరిస్తుందని పేర్కొన్నారు. స్నేహపూర్వక వాతావరణంలో తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందు ఉంచడానికి ఉద్యోగుల సహకారం అవసరం అని తెలిపారు. వారికి రావలసిన పెండింగ్ బకాయిలు త్వరలోనే ప్రభుత్వం చెల్లిస్తుందని హామీ ఇచ్చారు. సమస్యల పరిష్కారంలో తన వంతు సహకారం టీఎన్జీవోస్ యూనియన్ కి ఉంటుందని తెలిపారు. వారు త్వరలో ఏర్పాటు చేసే స్టాండింగ్ కౌన్సిల్ సమావేశానికి తప్పకుండా హాజరై ఉద్యోగుల సమస్యలు తెలుసుకుంటానని పేర్కొన్నారు.

# భద్రతా నియమాలు పాటించండి

రోడ్డు ప్రమాదాలు నివారించడం అందరి బాధ్యత

అతి వేగంతోనే ప్రాణ నష్టం

ఆర్టీవో వెంకట రమణ

రోడ్డు భద్రత వారోత్సవాలు

విద్యార్థులకు అవగాహన





**ఖమ్మం, జనవరి 23, మహా:** భద్రతా నియమాలను పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించగలమని ఆర్టీవో వెంకట రమణ అన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా నగరంలోని బ్లుమింగ్ మైండ్ స్కూల్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రోడ్డు సేఫ్టీ గురించి ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తెలుసుకోవాల్సిన బాధ్యత కలిగి ఉండాలన్నారు. దేశంలో ప్రతి ఆర్టీసీ నిమిషానికి ఒక రోడ్డు ప్రమాదం జరుగుతుండగా, ప్రతి మూడు నిమిషాలకు అదే రోడ్డు ప్రమాదంలో ఒకరు మృత్యువాత పడుతున్నారని తెలిపారు. ఎక్కువ శాతం అధిక వేగంతో రోడ్డుపై వాహనాలను నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం జరుగుతుందని వాపోయారు. రోడ్డుపై వాహనాలు నడిపే ప్రతి ఒక్క వ్యక్తి రూల్స్ ను పాటించి ఇతరులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తగా వాహనాలను నడపాలని సూచిం చారు. ఈ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా ప్రతి ఒక్కరికి వాటిపై పూర్తిస్థాయి అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని చెప్పారు.ట్రాఫిక్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ సాంబశివరావు మాట్లాడుతూ వాహనదారులు బయటకు వెళ్లేటప్పుడు, కుటుంబ సభ్యులు తమ కోసం వెయ్యి కళ్లతో ఎదురు చూస్తుం టారన్న విషయాన్ని గుర్తుంచు-కోవాలన్నారు. ప్రమాదాల్లో పెద్ద దిక్కును కోల్పోతే కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందన్నారు. కాబట్టి వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపేవారు సీటు బెల్టు పెట్టుకోవాలని, అతివేగం అనర్థదాయకమని, మద్యం తాగి వాహనం నడపవద్దని చెప్పారు. ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దని హెచ్చరించారు. ఈ విషయాలను ప్రతి వాహనదారులు గమనించాలని సూచించారు.

## నిరసనల నడుమ ముగిసిన గ్రామ సభలు



**నేలకొండపల్లి, జనవరి 23 మహా:** నాలుగు పథకాల కోసం ప్రభుత్వం నిర్వహించిన గ్రామ సభలు మూడు రోజులుగా నిరసన లు వెల్లువెత్తాయి. జాబితా పారదర్శకంగా లేదని అధికారులను నిలదీశారు. మండలం లోని నేలకొండపల్లి, ముజ్జుగూడెం, మంగ్రాజుపల్లి, పైనంపల్లి, సుర్దేపల్లి గ్రామాలలో గురువారం గ్రామ సభలు నిర్వహించారు. ప్రతీ సభలో ఆరుపులు, కేకలతో సభ మారుమోగింది. నేలకొండపల్లి సభలో ఎంపీడీఓ యర్రయ్య, తహశీల్దార్ మానిక్రావ్ లు పాల్గొని... జాబితాలను చదివారు. అర్హత ఉన్నవారికి రాలేని..అధికారుల తప్పిదం అంటూ పెద్ద ఎత్తున ఘర్షణ కు దిగారు. 153 మంది కి ఇందిరమ్మ భరోసా, 137 మందికి కొత్త రేషన్కార్డులు, మరో 338 మంది కార్డులో యాడింగ్, ఇందిమ్మ ఇళ్లు 562 మంది ని గుర్తించారని, అదే విధంగా 43 మంది రైతులు సాగుకు యోగ్యం లేని భూములు గుర్తించారు. కాగా జాబితా పూర్తిగా తప్పుల తడక గా ఉందని అర్హత లేని వారికి ఇచ్చారని అధికారులను సీపీఐ మండల కార్యదర్శి కర్నాటి భానుప్రసాద్, మారిశెట్టి వెంకటేశ్వరరావు, బీఆర్ఎస్ నాయకులు మాదాసు ఆదాం తదితరులు నిలదీశారు. పెద్ద సంఖ్యలో గ్రామ సభ కు తరలివచ్చారు. తోపులాటలు, ఆరుపులు, కేకల నడుమ సభ ను నిర్వహించారు. అదే విధంగా సుర్దేపల్లి లో వడ్లమూడి ముత్యాలు అనే మహిళ తనకు అర్హత ఉన్నప్పటికీ ఇళ్లు రాలేదని గ్రామ సభలో నిరసన వ్యక్తం చేశారు. పెట్రోల్ డబ్బా చేత పట్టుకుని అధికారుల వద్ద తన గోడు వెలుబుచ్చింది. స్థానికులు, అధికారులు అమె కు సర్దిచెప్పారు. ముజ్జుగూడెం, మంగ్రాజుపల్లి గ్రామాలలో అరుపులు, కేకలతో సభ మారుమోగాయి. మొత్తం మీద మూడు రోజులు గా నిరసన తో గ్రామ సభలు ముగిశాయి.

## ఎవరో చేసిన తప్పుకు మమ్మల్ని బాధ్యులు చేయొద్దు

**ఖమ్మం సిటి, జనవరి 23, మహా:** మా జీవనోపాధి కోసం భిక్షాటన చేసుకుంటూ జీవించే వ్యక్తులము తప్ప దొంగతనాలకు , ఇతర ఆసాంఘిక కార్యకలాపాలకు పాల్పడి ప్రోత్సహించే వ్యక్తులము కాదు . ఎక్కడ ఏ తప్పు జరిగిన దానికి మమ్మల్ని బాధ్యులు చేస్తున్నారని ఖమ్మం జిల్లా హిజ్రా అసోసియేషన్ అధ్యక్షులు దోమల మేరీ ఆవేదన వ్యక్తం చేశారు . మ్మం జిల్లా స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దోమల మేరీ మాట్లాడు తూ ఎందుకంటే సమాజంలో మేము తేలికగా , చులకనగా కనిపించే వ్యక్తులము. మమ్మల్ని అర్థం చేసుకుని జీవించమనండి. ఎలాగో కుటుంబాలకు సమాజానికి దూరమై బ్రతుకుతున్నాం. ఈ కార్యక్రమంలో ఖమ్మం హిజ్రా అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ సిహెచ్ సోనీ , ఈసీ నెంబర్స్ ఆర్ మాధురి , రూప పాల్గొన్నారు



## నిదానపురంలో విషాద సంఘటన



**మధిర రూరల్, జనవరి 23, మహా:** మధిర మండలంలోని నిదానపురం గ్రామంలో ఉన్నతాధికారుల మానసిక సమస్యలకు గురైన ఒక కుటుంబం ఆత్మహత్యకు పాల్పడింది. తల్లి ప్రేజా ఆమె ఇద్దరు కుమార్తెలు మెహక్, మెనురూల్ ఈ విషాద ఘటనలో తమ ప్రాణాలు తీసుకున్నారు. ఖమ్మం జిల్లాలోని ప్రైవేట్ మోటార్ ఫైనాన్స్ కంపెనీలో పనిచేస్తున్న భర్త షేక్ బాజీ ఓ దొంగతనం కేసులో విచారణ నిమిత్తం పోలీసులు విచారణకు పిలిచారు. అదేవిధంగా అధికారులు ఆమెను కూడా ఖమ్మం రావాలని చెప్పినప్పుడు, ఆమెకు ఊహించని ఒత్తిడిని, నిరాశకు గురయ్యారు. ఈ నేపథ్యంలో ప్రేజా ఇంట్లోకి వెళ్లి తన ఇద్దరు పిల్లలతో పాటు ఆత్మహత్య చేసుకున్నట్లు బంధువులు తెలిపారు. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉన్నాయి.ఈ ఆత్మహత్యలపై పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉన్నాయి. స్థానిక పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు.

## నేతాజీ సుభాష్ చంద్ర బోస్‌కి ఘన నివాళులు



**ఖమ్మం సిటీ, జనవరి 23, మహా:** ఖమ్మం 3 టౌన్ బోసు బొమ్మ సెంటర్ ఏరియాలో ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకులు శ్రీ "నేతాజీ సుభాష్ చంద్రబోస్" జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘనమైన నివాళులు అర్పించటం జరిగింది . ఈ సందర్భంగా బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ , ఖమ్మం జిల్లా ప్రముఖ వైద్యులు డాక్టర్. శీలం పాపారావు మాట్లాడుతూ ఆంగ్లేయుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించి బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా భారత స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించిన గొప్ప జాతీయవాది నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు . ఈ కార్యక్రమంలో 1 టౌన్ అధ్యక్షులు గడిల నరేష్ , జిల్లా నాయకులు వీరవెల్లి రాజేష్ , బండ్ల రిగాన్ ప్రతాప్ , 1 టౌన్ నాయకులు పాలెపు రాము , త్రీ టౌన్ నాయకులు అంకటి పాపారావు , జంగిలి రమణ , దార్ల శంకర్ గౌడ్ పాల్గొన్నారు.

## యూరియా అందక ఇబ్బంది పడుతున్న రైతులు



**మధిర రూరల్ జనవరి 23 మహా:** యాసంగి లో వరి మొక్కజొన్న మిర్చి పంటలకు ఇప్పుడు యూరియా అందక రైతులు తీవ్ర ఇబ్బందులకు గురివుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతులను నిర్లక్ష్యం చేస్తున్నది. రైతులకు రైతు రుణమాఫీ,రైతు భరోసా, రైతుభిమా పూర్తి స్థాయిలో అందించపొగ ఎరువులు విషయం లో కూడ రైతులకు సక్రమంగా అందక లభో దిభో మంటున్నారు. కేంద్రప్రభుత్వం రైతులకు ఎరువులు ఎటువంటి కొరత లేకుండా అందిస్తుంటే తెలంగాణ ప్రభుత్వం రైతులకు అందించలేకపోతున్నది. జిల్లా వ్యాప్తంగా సొసైటీ పరిధిలో యూరియా కొరతవల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి చిలివేరు. సాంబశివరావు పట్టణ అధ్యక్షులు పాపట్ల రమేష్ మండల అధ్యక్షులు, గుండా చంద్రశేఖర్ రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు కుంచం కృష్ణారావు కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు, అమరావది రవీంద్రారెడ్డి ఉపాధ్యక్షులు, సాయిరామ్ పాల్గొన్నారు,

## వివాదాల మధ్య కొనసాగిన గ్రామసభ



**వైరా , జనవరి 23 , మహా:** వైరా మండలంలోని విప్పలమడక గ్రామసభలో సంక్షేమ పథకాలు అందజేసే విషయంలో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. గ్రామంలోని రెండు వర్గాల వారు, గ్రామసభలో ప్రకటించిన లిస్టులో తమ పేర్లు లేవని ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా, ఒక వర్గం గ్రామంలో నివసించని వారికి ఇందిరమ్మ ఇల్లు కేటాయించారని, తమకు ఇల్లు కేటాయించకపోయినట్లు ఆరోపణలు చేసారు. మరో వర్గం, గ్రామంలో నివసించని వారు ఇందిరమ్మ ఇల్లు పొందడం, తమ పేర్లు లేని కారణంగా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఆందోళనతో పాటు, వర్గం వర్గానికి ఘర్షణలు చోటుచేసుకున్నాయి. అని తాసిల్దారును నిలదీయగా, అతనికి సమాధానంగా, "ఇవి కేవలం ఆన్లైన్లో దరఖాస్తు చేసినవే. గ్రామసభలో ధరఖాస్తు చేసినవారికి పరిశీలించి, ఇందిరమ్మ ఇండ్లు అందించాలని కృషి చేస్తాం," అని హామీ ఇచ్చారు.

# అగమ్యగోచరం గందరగోళం



**ముదిగొండ జనవరి 23(మహా న్యూస్ ):** గణతంత్ర దినోత్సవం రోజున ప్రభుత్వం అమలు చేయనున్న నాలుగు పథకాలకు లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ అగమ్యగోచరం, గందరగోలంగా మారింది. రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇదిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులకు లబ్దిదారుల ఎంపికకు మూడు రోజుల నుంచి జరుగుతున్న గ్రామసభలు సంగ్రామ సభలను తలపిస్తున్నాయి. గురువారం మండల కేంద్రం ముదిగొండ తో పాటు కమలాపురం, బాణపురం, అమ్మపేట, ఎడవల్లి, మాదాపురం, మల్లన్న పాలెం, వల్లాపురం, ఎడవల్లి లక్ష్మీపురం లొ గ్రామ సభలు నిర్వహించారు. ఏడాదిగా ఊరిస్తూ చివరికి ఉసురుమనిపించారు. రైతు భరోసా మినహా మిలిన పథకాల్లో కేవలం పది శాతం మాత్రమే లబ్దిదారులను ప్రకటించటంతో గందరగోలానికి ధారితీసింది. పేర్లు ప్రకటించగానే తమకు సెంటు జాగా, ఇల్లు లేకపోయినా ఎందుకు ఎంపిక చేయలేదని వాపోయారు. ఏ ప్రాతిపదికన తమ పేరు రాలేదని నిలదీస్తే మాకే తెలియదని పైనుంచి లిస్ట్ వచ్చిందని రానివారు మరల అప్లికేషన్ పెట్టుకోమనడం కొసమెరుపు. ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తుల ఆధారంగా సర్వే చేయగా దరఖాస్తు చేసుకోని వారికి మరలా అవకాశం ఇవ్వలేదు. డేటా ఎంట్రీ సమయంలో కొన్ని తప్పులు దొర్లి కొందరి పేర్లు లిస్టో రాలేదు. ఇందిరమ్మ ఇండ్లకు ప్రత్యేక యాప్ను రూపొందించి సర్వే చేసి కొన్ని దరఖాస్తులు ప్రాధమికంగానే తిరస్కరించారు.

# అర్హులైన వారికీ సంక్షేమ పథకాలు అందించాలి



**కొణిజర్ల, జనవరి 23, మహా:** సిపిఐ నాయకులు, అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేశారు. గురువారం తనికెళ్ల గ్రామంలోని పంచాయతీ కార్యాలయంలో లబ్ధిదారుల ఎంపిక కోసం జరిగిన గ్రామ సభలో ఈ డిమాండ్ వినిపించింది. సిపిఐ నాయకులు, అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలను ప్రభుత్వాలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా, గ్రామ సభలో పాల్గొన్న సిపిఐ గ్రామ కార్యదర్శి యాస వెంకటేశ్వరరావు, నాయకులు కోనపర్తి విష్ణుమూర్తి, పాపిట్ల యేసు, రాంబాబు, గ్రామ పంచాయతీ కార్యదర్శి రవికుమార్ తదితరులు, ప్రత్యేక అధికారి అబ్రహ%శీ% కు మెమోరాండం అందచేశారు. ఈ సందర్భంగా, సిపిఐ నాయకులు పథకాలను సరైన విధంగా అమలు చేయాలని, ఎవరూ విడిచిపెట్టకూడదని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు దారి తప్పకుండా అందాలనుకున్నామని పేర్కొన్నారు.

# పథకాల ఎంపిక పారదర్శకంగా జరగాలి

**నేలకొండపల్లి, జనవరి 23 మహా:** పథకాల ఎంపిక పారదర్శకంగా నిర్వహించాలని డీసీఎంఎస్ డైరెక్టర్ నాగుబండి శ్రీనివాసరావు కోరారు. మండలం లోని పైనంపల్లి లో గురువారం జరిగిన గ్రామ సభలో పాల్గొని... స్పెషల్ ఆఫీసర్ కు వినతి పత్రం ను అందించారు. ఈ సందర్భంగా ఆయన .మాట్లాడారు...అధికారులు నిష్పక్షపాతంగా సర్వే చేసి నిజమైన అర్హులకు పథకాలు అందించాలని కోరారు. ప్రస్తుతం ప్రకటించిన జాబితా పారదర్శకంగా లేదని అన్నారు. రాజకీయాలకు తావు లేకుండా లబ్దిదారుల కు ఇవ్వాలని కోరారు. అవసరమైతే అధికారులు రీ సర్వే చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సోసైటీ డైరెక్టర్ భాస్కరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కుక్కల సామేల్, వాచేపల్లి పుల్లారెడ్డి, కుక్కల మహేందర్, పిడమర్తి అఖిల్, కొండా రమేష్, మౌలానా, లక్ష్మారెడ్డి, సైదులు, మాటూరి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



# బోనకల్ గ్రామసభలో రసాభాస

## గ్రామస్తుల తీవ్ర వ్యతిరేకం... అధికారులపై ప్రశ్నల వర్షం




**బోనకల్, జనవరి 23, మహా:** బోనకల్ గ్రామసభలో తీవ్ర పరిణామాలు చోటు చేసుకున్నాయి. అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఈ సమావేశంలో గ్రామస్తులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. గ్రామసభ ప్రారంభమైనప్పటికి, అధికారుల వద్ద పూర్తి రిపోర్టు లేకపోవడం, గ్రామస్థుల ఆందోళనకు కారణమైంది. సర్వే నివేదిక లేకుండా, గ్రామస్థుల ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేని అధికారులను గ్రామస్తులు మండిపడ్డారు. అధికారులు అందించిన సమాచారంలో, ఇందిరమ్మ ఇళ్లలో 10% మాత్రమే మంజూరు చేయడం నిరసనకు కారణమైంది. స్పెషలాఫీసర్, “ఇందిరమ్మ కాలనీ ఇళ్ల పేర్లు ప్రకటించి, రావచ్చు లేదా రాకపోవచ్చు,” అని చెప్పడం మరింత వివాదాస్పదమైంది. ఆత్మీయ భరోసా, ఉపాధి హామీ కూలీలను అన్యాయం చేయడంపై, ప్రజా ప్రభుత్వంపై గ్రామస్థులు మండిపడ్డారు. 45 మంది కూలీలను మాత్రమే అందుబాటులో ఉంచి, మరొక్కతే ఎందుకు లేదని అధికారులకు ప్రశ్నల వర్షం కురిపించారు. ప్రభుత్వ అధికారులు గతంలో ఇంటింటికీ సర్వే నిర్వహించినా, ఈ రోజు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడంపై కూడా ప్రశ్నలు ఉత్పన్నమయ్యాయి. “హెల్ప్ డెస్క్ ఎందుకు ఏర్పాటు చేశారు?” అని స్థానికులు ప్రశ్నించారు. దీనికి సరైన సమాధానం ఇవ్వలేక, అధికారులు తికమక పడ్డారు. ఆధికారిక సమస్యలు, అర్ధాంతరంగా గ్రామసభను ముగించడానికి కారణమయ్యాయి. బోనకల్ మండల స్పెషలాఫీసర్ గ్రామస్థుల ప్రశ్నలపై సమాధానాలు ఇవ్వలేక, సమావేశాన్ని ముగించారు. ఈ సంఘటన గ్రామంలోని పౌరుల ఆందోళనను మరింత తీవ్రతరం చేసింది.

# ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

**బోనకల్, జనవరి 23, మహా:** మండల పరిధిలోని స్టేషన్ బోనకల్ లో సుభాష్ చంద్రబోస్ యూత్ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ స్వాతంత్ర సంగ్రామంలో సుభాష్ చంద్రబోస్ పాత్ర కీలకమని బ్రిటిష్ వారిపై పోరాడటానికి ఆజాద్ హిందు అనే సైన్యాన్ని ఏర్పాటు చేసి దేశానికి స్వాతంత్రం రావడంలో ముఖ్యపాత్ర పోషించారని అన్నారు. అతనికి నేతాజీ అనే బిరుదుతో సత్కరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రావినూతల మాజీ సర్పంచ్ ఎస్కే వజీర్, సుభాష్ చంద్రబోస్ యూత్ అధ్యక్షుడు మందూరి వెంకటేశ్వరరావు, సభ్యులు ఈస్రం రాజశేఖర్,కనకపుడి రాజా వెంకీ భాను, సాయి,పార్దు తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మం నగరపాలక సంస్థ శుభ్రతపై ప్రత్యేక చర్యలు



**ఖమ్మం సిటి, జనవరి 23, మహా:** ఖమ్మం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో శుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ చర్యలు చేపట్టడం జరిగింది. ఎస్ ఆర్ బి జి ఎన్ ఆర్ కళాశాల మైదానంలో నడకకు వచ్చే ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించేందుకు నలభై మంది కార్మికులు, రెండు ట్రాక్టర్ల సహాయంతో పిచ్చి మొక్కలు, చెత్త, రాళ్ల కుప్పలను పూర్తిగా తొలగించడం జరిగింది. జూబిలీ క్లబ్ నుంచి మండల కార్యాలయం వరకు, అక్కడి నుంచి కలెక్టరేట్ శిబిర కార్యాలయం వరకు మార్గంలో పేరుకుపోయిన శిథిలాలు, చెత్తకుప్పలను తొలగించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందులో యంత్రాలు, ట్రాక్టర్లను వినియోగించి మార్గాలను పూర్తిగా శుభ్రం చేశారు. ఈ చర్యలతో ప్రజలకు శుభ్రమైన వాతావరణాన్ని అందించడమే లక్ష్యంగా ఉన్నట్లు అధికార వర్గాలు తెలియజేశాయి.

FOLLOW: @ANNTELUGU
24-1-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# మావోయిస్టుల కుట్ర భగ్నం

## ఐఈడి ని నిర్వీర్యం చేసిన భద్రతా బలగాలు..

**చర్ల ,మహా:** ఛత్తీస్ ఘడ్,బీజాపూర్ జిల్లాలోని బాసగూడా, ఆవుపల్లి రహదారిలో భద్రతా బలగాలే లక్ష్యంగా మావోయిస్టులు అమర్చిన 50 కిలోల భారీ మందుపాతరను భద్రతా బలగాలు నిర్వీర్యం చేశాయి. సీఆర్పీఎఫ్ 168 బెటాలియన్‌కు చెందిన బిడిఎస్ బృందం బాసగూడ - ఆవుపల్లి రోడ్డులోని తిమ్మాపూర్ దుర్గ ఆలయం సమీపంలోని వంతెన కింద మావోయిస్టులు అమర్చిన సుమారు 50 కిలోల మందుపాతర ను భద్రతా బలగాలు గుర్తించాయి. మావోయిస్టులు కల్వర్టు కింద నుండి కాంక్రీటు మరియు రాళ్లను తొలగించి, దాని లోపల మందుపాతరని అమర్చి అనుమానం రాకుండా ఆ రాళ్లను అదే స్థితిలో తిరిగి అమర్చారు. మందుపాతర నిర్మూలన సమయంలో, మెటల్ డిటెక్టర్ ద్వారా మందుపాతరను గుర్తించి దానిని సురక్షితంగా



తొలగించడానికి ప్రయత్నించారు. కానీ మందుపాతర చాలా లోతులో పాతిపెట్టబడినందున భద్రతా బలగాలు అక్కడికక్కడే నిర్వీర్యం చేశారు.భద్రతా దళాల అప్రమత్తత మరియు నిఘాతో మావోయిస్టుల కుట్ర భగ్నం అయ్యింది.మందుపాతర విధ్వంసం కారణంగా, రోడ్డుపై లోతైన గొయ్యి ఏర్పడింది.గొయ్యిని పూడ్చి ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందుతాయి

**ఇల్లెందు జనవరి23, మహా:** రాష్ట్ర ప్రభుత్వం నాలుగు ప్రతిష్ఠాత్మక పథకాలకు సంబంధించి అర్హులను గుర్తించేందుకు గ్రామసభ ను నిర్వహిస్తోంది. అందులో భాగంగానే గురువారం 22 వార్డు నందు వార్డ్ కౌన్సిలర్ అంకెపాక నవీన్ కుమార్ అధ్యక్షతన వార్డు సభ నిర్వహించి ఇందిరమ్మ ఇళ్లు, రైతుభరోసా, కొత్త రేషన్‌కార్డు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అర్హులను జాబిత ప్రకటిస్తూ పేరు లేని వారి దరఖాస్తు స్వీకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర రావు కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రజాపాలన దరఖాస్తులు, గతంలో మీ-సేవ కేంద్రాల్లో వచ్చిన దరఖాస్తులు, కులగణన, ప్రభుత్వం వద్ద ఉన్న పేద కుటుంబాల సమాచారం ఆధారంగా లబ్ధిదారుల తాత్కాలిక జాబితా వెల్లడించామని తెలిపారు. పేర్లు లేని వారు ఎవరు కూడా కంగారు పడవద్దని అర్హులందరికీ పథకాలు వర్తిస్తాయని తెలిపారు. పేర్లు రానివారు దరఖాస్తులు గ్రామసభల్లో స్వీకరిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియల్, స్పెషల్ ఆఫీసర్, వార్డ్ ఆఫీసర్ రజిని ఇందిరమ్మ కమిటీ సభ్యులు లాయర్ సుధాకర్, పొట్ల శ్రీను ఆలేటి చిన్ని, ఝాన్సీ, మెప్మా సిబ్బంది మమత బంకు శీను పాల్గొన్నారు.




## నిబంధనలు లేకుండా ప్రమోషన్‌లు కల్పించాలి



**ఇల్లెందు జనవరి 23, మహా:** సింగరేణి కాలరీస్ కంపెనీలో 2016, 2017 సంవత్సరంలో అపాయింట్ అయిన జేఎంఈటి లను 2023 మార్చి సెప్టెంబర్ లో ఇవ్వవలసిన 350 పైచిలుకు ఓవర్ మెన్ ప్రమోషన్ లను ఆలస్యమై నప్పటికీ ఎటువంటి నిబంధన విధించకుండా వెంటనే వారందరికీ ప్రమోషన్ పాలసీ కల్పించాలని భారతీయ జనతా పార్టీ మైనార్టీ మోర్చా రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యుడు సూర్య వంశీ శుక్లాల్ సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేసారు. ఓవర్ మెన్ ప్రమోషన్లు ఇవ్వకుండా సింగరేణి యాజమాన్యం తూతూ మంత్రంగా కొంతమందికే ప్రమోషన్లు మిగతా వారికి అన్యాయం చేయడం మే నని అన్నారు.ఇది సింగరేణిలో గెలిచిన గుర్తింపు సంఘా ల ఏ ఐ టి యు సి, ప్రతినిధి సంఘం ఐ ఎన్ టి యు సి లా వైఫల్యం మే అన్నారు కోల్బెల్ట్ ప్రాంతంలో కార్మికులకు అన్యాయం జరుగుతుంటే కాంగ్రెస్ పార్టీ సిపిఐ పార్టీల ప్రేక్షక పాత్ర వహించడం సిగ్గుచేటు అన్నారు జే ఎన్ ఈ టీల ఓవర్ మెన్ ప్రమోషన్ పాలసీ ఇట్టి విషయాన్ని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి దృష్టికి తీసుకుపోతా మన్నారు. కార్మికులకు అన్యాయం జరుగుతే సహించేది లేదని భారతీయ జనతా పార్టీ బిజెపి కార్మికుల పక్షాన భరోసాగా ఉంటామ న్నారు.

## ఆర్యవైశ్య హాస్టల్ చైర్మన్‌కి వినతి



**ఖమ్మం సిటి, జనవరి 23, మహా.** ఖమ్మం వైశ్య హాస్టల్ గురించి ఆర్యవైశ్య సమన్వయ సమావేశంలో నిర్ణయించిన విధంగా ఆర్యవైశ్య హాస్టల్ చైర్మన్ పెద్దలు చెరుకూరి కృష్ణమూర్తి ని వారి యొక్క చాంబర్లో కలసి సమావేశంలో అనుకున్న విధంగా ఆర్యవైశ్య హాస్టల్ కు నూతన సభ్యత్వాలను 200 మందిని తీసుకోవడానికి రెడీగా ఉన్నారని స్వీకరించాలని కోరగా వారు దానికి సానుకూలంగా స్పందించి తప్పకుండా ఈసీ మీటింగ్ మరియు జనరల్ బాడీ మీటింగ్ లో చర్చించి నూతన సభ్యత్వాలను తీసుకొని అవి వచ్చిన తర్వాత జనరల్ బాడీ మీటింగ్ ను పెట్టి ఆ తర్వాతనే కొత్త అధ్యక్షుడి ఎన్నికల కోసం నోటిఫికేషన్ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కొత్త వెంకటేశ్వర్లు రావు , పులిపాటి ప్రసాద్ , గొల్ల రాధాకృష్ణ , పసుమర్తి రామ్మోహన్రావు , గుమ్మడివెల్లి శ్రీనివాస్ రావు , కొంకిమల్ల మృత్యుంజయ గుప్త , ఆకుల సతీష్ తదితరులు పాల్గొన్నారు .

## రోడ్డు వెడల్పు ప్రతిపాదనను ఉపసంహరించుకోండి



**ఖమ్మం సిటి, జనవరి 23, మహా:** ఒకరిద్దరి వ్యక్తిగత స్వార్థం కోసం చేసిన రోడ్డు వెడల్పు ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ డిమాండ్ చేశారు. రోడ్డు వెడల్పు పేరుతో పేదలకు అన్యాయం చేస్తే సహించేది లేదన్నారు. గురువారం ఖమ్మం త్రీటౌన్ పరిధిలోని పత్తి మార్కెట్ నుంచి ప్రకాష్నగర్ బ్రిడ్జి వైపు వెళ్లే రోడ్డును సిపిఐ నాయకులతో కలిసి దండి సురేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ రోడ్డును 80 అడుగుల మేర వెడల్పు చేస్తే పేదలకు చెందిన సుమారు 50 ఇండ్లు తొలగించాల్సి వస్తుందని దీనితో పేదలు భారీగా నష్టపోతారని ఆయన తెలిపారు. ప్రకాష్ నగర్ వరకు రోడ్డు విస్తరణకు సంబంధించి ప్రత్యామ్నాయ మార్గం ఉన్న ఒకరిద్దరు తమ భూముల విలువ పెంచుకోవడానికో లేదా ఇతరత్రా అవసరాల రీత్యా ఈ రోడ్డు వెడల్పు ప్రతిపాదిస్తున్నారని అధికార యంత్రాంగం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దీనిపై పునః పరిశీలన చేయాలని సురేష్ కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి ఎస్కే జానిమియా, కార్పొరేటర్ బిజి క్లెమెంట్, జిల్లా కార్యవర్గ సభ్యులు మహ్మద్ సలాం, పగడాల మల్లేష్, త్రీటౌన్ ఏరియా నాయకులు బి. సత్యనారాయణ, భూక్యా రవీందర్, నామ కుమార్, సురేష్, వి. లింగయ్య, వెంకన్న, వీరన్న, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మా పేర్లు ఎందుకు రాలేదు?



**భద్రాద్రి కొత్తగూడెం, జనవరి 23, మహా:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు మరియు ఇందిరమ్మ ఇండ్ల సంక్షేమ పథకాల అమలులో భాగంగా జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న గ్రామసభలలో , సంక్షేమ పథకాల అర్హుల జాబితాలో "మా పేర్లు ఎందుకు రాలేదంటూ" ప్రజలు అధికారులను ప్రశ్నిస్తున్నారు. పది సంవత్సరాల అనంతరం నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయబోయే సంక్షేమ పథకాలు పారదర్శకంగా ఉండాలని సదుద్దేశంతో, ఎంపికలన్నీ గ్రామసభల ద్వారానే, ప్రజా సమక్షంలోనే జరగాలని తలంచి ఏర్పాటుచేసిన గ్రామసభలు రచ్చ రచ్చగా మారుతున్నాయి. ప్రజా పాలనలో భాగంగా, నాలుగు పథకాలకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఎంపికల భాగంగా గత కొంతకాలంగా అధికార యంత్రాంగం క్షేత్రస్థాయి సర్వే నిర్వహించింది. ఈ సర్వేలో జిల్లా వ్యాప్తంగా అధికార యంత్రాంగం ఇంటింటికి తిరుగుతూ, దరఖాస్తుదారులు దరఖాస్తు చేసుకున్న పథకాల ప్రకారం వారి స్థితిగతులు, ఇతరత్రా ప్రభుత్వం దరఖాస్తు ఫారంలో అడిగిన వివరాలను నమోదు చేసి ఆన్లైన్ లో భద్రపరిచారు. ఈ సర్వే ఆధారంగా, అధికారులు మొదటి విడతగా లబ్ధిదారులను ఎంపిక చేసి జిల్లా వ్యాప్తంగా గ్రామ సభలు నిర్వహించి, గ్రామ సభలో ఎంపికైన లబ్ధిదారుల వివరాలను వెల్లడిస్తున్నారు. మొదటి విడతగా లబ్ధిదారుల ఎంపిక జరగడంతో, అర్హులై ఉండి జాబితాలో తమ పేర్లు రాకపోవడంతో గ్రామసభల్లో అధికారులను ప్రజలు నిలదీస్తున్నారు. ఎక్కువగా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, చేయూత పథకాల విషయంలోనే ప్రజలు తమకు ఇక ఇండ్లు రావేమోనని, చేయూత పథకం తమకందదేమోనని, రేషన్ కార్డులు ఇప్పుడు రాకపోతే మళ్లీ సంవత్సరాల తరబడి ఎదురు చూడాల్సి వస్తుందని భయంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

మహా పత్రిక
ANN తెలుగు



# పేరాయిగూడెం గ్రామసభలో వసతుల లోపం

## ఎండలో ప్రజల ఇబ్బందులు

**అశ్వారావుపేట, జనవరి 23, మహా:** అశ్వారావుపేట మండలం, పేరాయిగూడెం పంచాయితీలో నిర్వహిం చిన గ్రామసభలో కనీస వసతులు లేకపోవడం ప్రజల ఆగ్రహానికి కారణమైంది. కార్యక్రమానికి విచ్చేసే ప్రజల సంఖ్యను అంచనా వేయడంలో అధికారులు విఫలమవడంతో నీడ కోసం టెంట్లు, కూర్చోవడానికి కుర్చీలు సమకూర్చ లేకపోయారు. దీనివల్ల ఎండ తీవ్రతకు చిన్నపిల్లలు, మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తొలుత గ్రామసభ సజావుగా సాగినా, అనంతరం రసాభసగా మారింది. అధికారులు చదివిన జాబితాలో అర్హులైన కొందరి పేర్లు లేకపోవడంతో గ్రామ స్థులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కనీస వసతులు కూడా కల్పించకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు. అర్హులైన ప్రతి కుటుంబానికి పథకాలు అందజేస్తామని అధికారులు హామీ ఇవ్వడంతో ప్రజలు కొంతమేరకు సర్దుమణిగారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## హైడ్రా కమిషనర్‌ను కలిసిన మిరియాల

**ఇల్లందు, జనవరి 23,మహా:** తెలంగాణ రాష్ట్ర హైడ్రా కమిషనర్ ఏవి. రంగనాధ్ ను గురువారం పటేల్ రీజియన్ లయన్స్ క్లబ్ (320 హెచ్ ) చైర్మన్ మిరియాల చంద్రమోహన్ మర్యాద˘పూర్వకంగా కలిసి శాలువా, పూల బొకేతో ఘనంగా సన్మానించారు. ఫిబ్రవరి రెండో వారంలో సికింద్రాబాద్ లయన్స్ భవన్ లో జరగనున్న లైన్స్ క్లబ్ రీజనల్ కాన్ఫిరెన్స్ కు ముఖ్యఅతిథిగా హాజరుకావాలని కోరినట్లు మిరియాల చంద్రమోహన్ తెలిపారు.

## సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్



**చింతకాని. జనవరి 23 (మహా):** మండల పరిధిలోని నాగులవంచ గ్రామ పంచాయతీలో రైతు వేదిక నుంచి నాగులవంచ, బోనకల్ ప్రధాన రహదారి వరకు 12 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీ.సీ రోడ్డుకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుర్గాప్రసాద్ శంకుస్థాపన చేశారు .కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు , జిల్లా కాంగ్రెస్ నాయకులు వీరభద్రం, మడుపల్లి భాస్కర్ గౌడ్, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య ,తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షులు తేలుకుంట్ల శ్రీనివాస్ రావు,మండల కాంగ్రెస్ నాయకులు కంచుమర్తి రామకృష్ణ, నారపోగు కొండలరావు, పరస గాని సతీష్ ,చట్టు వెంకటేశ్వర్లు, మజీదు,నాగులవంచ గ్రామ పెద్దలు వంకాయలపాటి సత్యనారాయణ,సిలువేరు సైదులు, కోలేటి నాగేశ్వరరావు, ఏటుకూరి రవి,ఆలస్యం బసవయ్య,సైదా నాయక్,వెచ్చ మంగపతి రావు , ముత్తినేని వెంకటేశ్వర్లు,ఆలస్యం రవి,జొన్నలగడ్డ సందీప్ రెడ్డి,భైరబోయిన హనుమంతరావు,నన్నక అప్పారావు,బైరు వెంకటేశ్వర్లు, వంకాయలపాటి గోపాల్ రావు, ఆలస్యం శ్రీనివాసరావు, ఆలస్యం శంకర్, గురజాల జయ, ఇమ్మడి కాశయ్య , సామినేని అప్పారావు,నన్నక నాగేశ్వరరావు, తన్నీరు వెంకటేశ్వర్లు, నెల్లూరు రమేష్,తన్నీరు నరసింహారావు, కోలేటి వెంకటేశ్వర్లు ,రౌతు బుల్లి తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 20న చలో హైదరాబాద్ జయప్రదం చేయండి

**ఇల్లెందు , జనవరి 23, మహా:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీల అమలు ఎన్నికల మేనిఫెస్టో అమలు చేయాలని ప్రజా సమస్యల పరిష్కరించాలని కోరుతూ ఫిబ్రవరి 20న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని వేలాదిగా కదిలి జయప్రదం చేయాలని కోరుతూ ఇల్లెందులో కరపత్ర ఆవిష్కరణ చేశారు. అనంతరం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు జిల్లా ప్రధాన కార్యదర్శి జె సీతారామయ్య ఇల్లెందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరావు %శ్రీ%మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం అంటూ తెలంగాణ రాష్ట్రం ప్రజానీకానికి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను చేసిన వాగ్దానాలను 14 నెలలు గడుస్తున్న పరిష్కరించకుండా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగావ్యవహరిస్తున్నారని వారు అన్నారు తమ ఎన్నికల్లో గెలిస్తే వంద రోజుల్లో ఆరు గ్యారెంటీన్ అమలు చేస్తామని హామీ ఇచ్చి ఒక్క మహిళ బస్సు ఫ్రీ పథకం తప్ప ఏమి అమలు చేయలేదు. మహిళ బస్సు ఫ్రీ పథకం పెట్టినట్టే పెట్టి బస్సులను తగ్గించి మహిళల మధ్య పురుషుల మధ్య వివక్షను సృష్టిస్తున్నారని వారన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఏజెన్సీ ప్రాంతానికి సీతారామ ప్రాజెక్టు నీళ్ళు ఇవ్వకుండా ఆంధ్ర ప్రాంతానికి తరలించడం సరైనది కాదని ఆదివాసి ప్రాంతమైనటువంటి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆదివాసులకు హక్కు కల్పించాలని ఓపెన్



కాస్ట్ అండ్ వ్యతిరేకించాలని పరిశ్రమలలో స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని భూ నిర్వాసితులను ఆదుకోవాలని పరిష్కరించే దశలో ఫిబ్రవరి 20న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.కె ఉమర్, జిల్లా నాయకులు పుణెం రంగన్న,డి ప్రసాదు,పొడుగు నరసింహారావు, ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షుడు కే సారంగపాణి,ఉపాధ్యక్షుడు తోడేటి నాగేశ్వరరావు,ఎండి రాసుద్దిన్,మిడిదొడ్డి నాగేశ్వరరావు,పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కల్తీ సుభద్ర,ఆదిలక్ష్మి,కల్తీ కోటమ్మ,బచ్చలి సారన్న,భయ్యా శారద, మోకాళ్ళ సుగుణ తదితరులు పాల్గొన్నారు.